ఆదివారము

Reg. No. M. 4479

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రికఅణా

Editor: S. SAMBHU PRASAD.

Vol. 1 ★ ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 8-11-42 ★ No. 22

ఫ్రెంచి ఉత్తర ఆఫ్రికా తీరమున అమెరికా సేనలు

మెడగాస్కరు

విషీ-బ్రిటను సంధి ఒడంబడిక

హిందూ మహాసముద్రంలో నిర్భయం

లండను, నవంబర్ 6:—

నిన్న మధ్యాహ్నం రెండుగంటల నుంచి మెడగాస్కరులో యుద్ధచర్యలు ఆపివేయబడినట్లున్న, అక్కడనున్న విషీ ఫ్రెంచి ప్రభుత్వం యుద్ధవిరామాన్ని కోరినట్లున్న, సంధిఒడంబడిక మీద సంతకములు జరిగినట్లు ప్రభుత్వప్రకటనలో గలదు. మెడగాస్కరులోని ఫ్రెంచి సేనలు అంబాలావోపట్నాన్ని పెద్దయుద్ధం జరిగిన తరువాత నవంబరు 8 రాత్రి ఖాళీ చేసెను. ఈపట్నం సెంటుఆంద్రూఅగ్రానికి దక్షిణంగా పశ్చిమతీరమధ్యలో ఉన్నది.

ఇప్పుడీ సంధిమూలంగా హిందూమహాసముద్రంలో జపాను ఆటలన్నీ కట్టిపోతవి. బ్రిటిషు, అమెరికను నౌకాదళాలు పెద్దవి యిక్కడ చేరటానికి పెద్ద రేవు ఒకటి యేర్పడ్డది. జపాను హిందూమహాసముద్రంలో మూకటంతోనే మధ్యప్రాచ్యానికి ఇండియాకు బ్రిటిషు, అమెరికా సప్లయి మార్గాలన్నీ స్తంభించినవి.

మెడగాస్కరు యుద్ధప్రయత్నాలలో చాలా ముఖ్యమైన స్థలం. మార్చి 8 వ తేదీని జపాను నౌకా వైమానిక స్థావరాలు కావలెనని విషీ ఫ్రెంచితో రాయబారాలు జరిపినట్లు తెలిసినది. జపాను యెక్కడను తన సేనలను దింపలేదని విషీ తెలిపినది. కాని మే 8 న యీ దీవిలో నౌకాశ్రయమైన డేగోసూరెజు నాక్రమించెను. ఇక్కడ అప్పటికైదు దినముల తరువాత జపాను జలాంతర్గాములు దాడిజరిపి బ్రిటిషు ఓడలకు నష్టము గలుగజేసినట్లు ప్రకటించెను. బ్రిటిషు ఓడ లేమిన్నీ పోలేదని అడ్మిరాలిటీ ప్రకటనలో గలదు. తరువాత యేమిన్నీ కాలేదు. నాలుగు మాసాలు బ్రిటిషువారు నెమ్మదిగా విషీ ప్రభుత్వంతో రాయబారాలు జరిపిరి. కాని అవి భగ్నమయ్యెను. సెప్టెంబరు 11 న బ్రిటిషువారు మెడగాస్కరు ముఖ్యపట్నం అంటీటా మీదికి పోయి పదమూడు రోజుల తరువాత పట్టుకొనిరి. గవర్నరు ఆనెటుగారు అక్టోబరులో సంధిని గోరిరి. కాని, బ్రిటిషు షరతులు కొప్పుకోలేదు. ఆక్రమణ జరిగెను.

న్యూగినీ మిత్రమండలి స్వాధీనం

లండను, నవంబరు 8:—

ఉత్తర న్యూగినీ తీరమున బూనా-గోనా సముద్రపు టొడ్డు ప్రదేశం తప్ప మిగతా న్యూగినీ అంతా మిత్రమండలి వశమైనట్లు యిక్కడ చేరినవార్తల వల్ల తెలిసిందని సైయుతి పసిఫిక్ ప్రధాన కార్యాలయం నుంచి తెలియుచున్నది.

జర్మనీ, ఇటలీ దండయాత్ర నివారించు యత్నము

ఫ్రెంచి ప్రజలకు రూజ్వెల్టు అధ్యక్షుని సందేశము

రష్యాలో మిత్రమండలికి రెండోరంగం సహాయము

లండను, నవంబరు 8:—

ఫ్రెంచి ఉత్తరఆఫ్రికా తీరమున అనేక స్థలములందు అమెరికా సైనిక నౌకా విమానదళములు దిగినట్లు అధికారరీత్యా ప్రకటింపబడినది.

వైటుహౌసు ప్రకటన

వాషింగ్టను, నవంబరు 8:—

జర్మనీ, ఇటలీలు దండయాత్రను ప్రారంభించెదరని తెలిసే, అది జరక్కుండా చేయటానికి అమెరికను సేనలను దింపినట్లు వైటుహౌసు ప్రకటనలో గలదు. అమెరికాదళము జెనరలు డ్వైటు ఈసెను హోవరు నాయకత్వమున నున్నవి. ఆధునిక యుద్ధ ఆయుధము లన్నియు యీ సేనకు గలవు. ఇక్కడ శత్రువులే ముందు దిగేటట్లయితే పశ్చిమఆఫ్రికా నుండి సముద్రపు పాయనుండా అమెరికాకు ప్రమాదము గలదు. అంతేగాక రష్యాలో పోరాడు మిత్రధీరులకు రెండోరంగం సహాయంగూడా యిందుమూలంగా చేసినట్లనునని యు ప్రకటనలో గలదు.

రూజ్వెల్టు సందేశము

ఫ్రాంసు, ఫ్రెంచి ఉత్తరఆఫ్రికాప్రజలకు రూజ్వెల్టు అధ్యక్షుని సందేశము గల కరపత్రములను విమానములనుంచి పడవేసి ఆసందేశమున నిట్లుగలదు.—

"రాత్రింబవళ్లు నాజీఒత్తిడితో నలిగిపోతున్న నా మిత్రులారా,

నేను 1918 లో మీసేనతోను నౌకలతో ఫ్రాంసులో నున్ననాటివానివలె యిపుడు మిమ్ముల ను ద్దేశించి మాట్లాడుతున్నాను. ఫ్రెంచిప్రజలంటే నాకు పరమ మైత్రి. ఫ్రాంసులోను యితరత్రను ఫ్రెంచి మిత్రులు నా కెందరో గలరు. మీ గ్రామములు, పట్నములు, పొలములు నేనెరుగుదును. మీ సోల్జర్లను, ప్రొఫెసర్లను, కార్మికులనే నెరుగుదును. ఫ్రాంసుకు ప్రజాస్వామ్యసిద్ధాంతము లెంత ప్రియములో, మీవిజ్ఞాన మెట్టిదో నాకు తెలియును. స్వాతంత్ర్యం, సమానత్వం, భ్రాతృత్వం, గర్తలలో నా విశ్వాసమును తిరిగి ప్రకటించుచున్నాను. ఫ్రెంచి అమెరికా ప్రజలకు అన్యోన్యమైత్రి చిరకాలంగా ఉన్నది. అమెరికనులు మిత్రరాజ్యముల సహాయముతో స్వాతంత్ర్య ప్రజాస్వామ్య ఆదర్శముల పునరుద్ధరింప ప్రయత్నించుచున్నారు. మీపై దండయాత్ర జరిపి మీరు శాంతముగ శ్రద్ధముగ జీవించుచు, భగవంతు నారాధించుచు, మిమ్ములను మీరు పాలించుకొనుచూ నుండకుండ మీపై దండెత్తివచ్చువారిని నిరోధించుటకు మేము మీతో కలియుచున్నాము. మీ శత్రులను అణచివేసి నాశముజేయుటకే మేము వచ్చుచుంటిమి. మీకేమీ హానిచేయాలని మా ఉద్దేశం కాదు. జర్మనీ ఇటలీ భయం తొలగగానే మేము మీదేశమును వదలిపోయెదము. ఇందుకు మీ రేమిన్నీ అడ్డురాదు. మీరు చేతనైనంత సహాయము జేయండి. ప్రపంచంలో స్వాతంత్ర్యం శాంతి యేర్పడటానికి తోడ్పడండి. ఫ్రాంసు చిరస్థాయిగానుండుగాక!"

అని రూజ్వెల్టు సందేశమున దెలియజేసెను. ఇది ఫ్రెంచి భాషలో బ్రాడుకాస్టు జేయబడెను.

బ్రిటిషు ప్రోత్సాహము

లండను, నవంబరు 8:—

అమెరికా బ్రిటిష్ సంయుక్త ప్రకటనలో గూడ ఫ్రెంచి ఉత్తర ఆఫ్రికాలో అమెరికాసేనలు దిగుట ప్రాంసు మోక్షమునకే అని తెలియజేయబడెను.

ఇచట అమెరికాసైనికదళములకు తోడుగా బ్రిటిషు సైనికదళములును చాలవరకు త్వరలోనే చేరగలవు.

బ్రిటిషు ప్రకటనలో రూజ్వెల్టు అధ్యక్షుని సందేశమును అనువదించుచు బ్రిటిషుప్రభుత్వ ప్రోత్సాహముతోనే అమెరికను సేనలు ఫ్రెంచిఉత్తర ఆఫ్రికా తీరమున దగినట్లు తెలుపబడెను. ఫ్రాంసు స్వాతంత్ర్యమును పునరుద్ధరించుటే బ్రిటను ఉద్దేశము. ఇందు ఫ్రెంచి ప్రజలతోడ్పాటు అవసరము అని కోరబడెను.

జెనరలు ఎస్సెను హోవరు గారు సఫ్రెంచి ప్రజల కొక సందేశము నొసంగుచు ప్రజల సహాయమును గోరిరి.

రంగూను రేవుపైదాడి

అమెరికా బాంబర్లచర్యలు

ఓడలమీద దెబ్బలు

న్యూఢిల్లీ, నవంబరు 7:—

నిన్న మధ్యాహ్నం అమెరికా పదవ విమానదళంబాంబర్లు జయప్రదంగా రంగూను రేవులోని ఓడలమీద కర్మాగారాలమీద దెబ్బలుతీసి సురక్షితముగా తిరిగివచ్చినట్లు అమెరికాదళ ప్రధాన కార్యాలయమునుంచి గావించినప్రకటనలలో గలదు. పెద్దబాంబులను మేల యిత్తునుండి వేసిరి. మేఘాల మూలంగా దెబ్బలుకొట్టిన ప్రదేశం కొంత కనబడకపోయినా ఒకచిన్న ఓడకు సూటిగా దెబ్బ తగిలినట్లు కార్మాగారాలమీద బాంబులు పడినట్లు కనిపించింది. శత్రువు యిట్లా జరుగుతుందని జాగ్రత్తలో లేడు. వారివిమాన నిగ్వంపకఫిరంగు లేమిన్నీ పనిచేయలేదు. ఏమాత్రమును శత్రువిమానాలున్ను అడ్డురాలేదు. అమెరికా విమానములన్నీ యేమిన్ని నష్టంలేకుండా స్వస్థానాలకు తిరిగివచ్చెను.

ఈజిప్టుయుద్ధం:

మెర్సా మెట్రూకు బ్రిటిషు సేనలు

ఎల్ డాబా ఆక్రమణ

20 వేల శత్రుసైనికులు యుద్ధఖైదీలైరి

350 శత్రువులటాంకులు పట్టుకోబడెను

కెయిరో, నవంబరు 7:—

బ్రిటిష్ సేనలు మెర్సామెట్రూకు దక్షిణముగా నున్న కొన్ని ప్రదేశాలను ఆక్రమించెను:—ఘోకావద్ద బ్రిటిష్ సేనలను ముందుకు పోనీయకుండా జర్మనుటాంకుదళములు అడ్డగించెను. కాని జర్మను టాంకుదళములు ఇంకను పడమరగా తరిమివేయబడెను. కాబట్టి కొన్ని జర్మనుటాంకుదళములు మెర్సామెట్రూకు చేరెనని యూహింపవచ్చును. 350 జర్మను టాంకులు పోరాడుచున్నవి. అనగా రోమెలు సేనానికి యీజిప్టులో గల మొత్తం టాంకులలో సగంవంతు పోరాడుచున్నవని అర్థము-అని రూటరు సైనిక విలేఖరి వ్రాయుచున్నాడు.

ఇటలీ వ్రకటన

శుక్రవారంనాడు మెర్సామట్రూకు తూర్పుగా యుద్ధము జరుగుచున్నది. బ్రిటిషు విమానాలు ఇటలీ వస్త్రము భాగంలోని జినోవామీద దాడిసల్పెను. నగరంలోని ముఖ్య భాగము మీద మరు తూర్పు భాగముమీద ఎక్కువగా బాంబులు పడెను. అచట నష్ట మెక్కువగా కలిగెను.

జర్మనీనుంచి వచ్చినవార్తలు

మెర్సామట్రూకు అనగా ఎల్-అలేమీనుకు 110 మైళ్లు పడమరగా బ్రిటిష్ సేనలు ముందుకు పోయినట్లుగా బర్లిను విలేఖరి స్వీడెనులోనిప్రత్రిక యడాగ్ బ్లాడెటుపత్రికకు వ్రాసెను.

రోమెలుసేనాని ఇంకను జర్మనీలోనే యున్నాడనే వదంతి జర్మనీలో వ్యాపించి యున్నది. ఈమాట అసత్యమనియు రోమెలు సేనాని యీసమయంలో యీజిప్టులోనే ఉన్నాడనియు జర్మను పత్రికలు ప్రకటించినవి. ఇతర పెద్దపెద్ద ఇటాలియను సేనాధిపతులుకూడా యీజిప్టులోనే ఉన్నారని ప్రకటింపబడెను. జర్మను సేనలు వెనుకకు పారిపోవుచున్నవనే విషయమును జర్మను ప్రజలకు ఏవిధంగా చెప్పి సమాధానపరచవలెనను ఆతురతతో జర్మనీలో గోబెల్సు చాలా తికమక పడుచున్నాడు.

ఇటాలియనుసేన చిక్కువడినది

ఉత్తరమున కోస్తావద్ద ఇటాలియనుల తాలూకు ట్రిస్టీ డివిజనుసేనయున్నూ, దక్షిణమున చిక్కువడిన ఇటాలియనుల బ్రెస్సియా డివిజను సేనయున్నూ తప్పించుటకొనిపోవుటకు వీలులేకుండా ఉన్నది.

మెర్సామట్రూకు దక్షిణ ప్రదేశమునకు బ్రిటిషుసేన చేరెనని లండనులో అధికారరీత్యా నేడుదయం ప్రకటింపబడినది.

20,000 శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి

4 వేలమంది శత్రుసైనికులు యుద్ధఖైదీలుగా పట్టుపడిరని శుక్రవారం ప్రకటనలో కలదు. ఇది చాలా తగ్గించి చెప్పినసంఖ్య. రేపు ఇంకను ఇంతకంటె ఎక్కువగానే ఖైదీలసంఖ్య హెచ్చుగానిర్ధారణగా తెలియగలదు.

దక్షిణ రంగము

దక్షిణరంగంలో 3 ఇటాలియను డివిజనుల సేన (అనగా సుమారు 60 వేల సైనికులు) నలువైపుల బ్రిటిషుసేనచే ముట్టడింపబడిరి.

339 శత్రుటాంకులు పట్టుపడినవనే లెక్క కూడా చాలా తగ్గించి చెప్పబడిన సంఖ్య.

20,000 శత్రుసైనికులు ఇంతవరకు ఖైదీలుగా పట్టుకోబడిరి. శత్రువుల టాంకులు 350 పట్టుకోబడెను. 400 ఫిరంగులున్ను అనేక వేల మోటారుశకటములు పట్టుకోబడెను. దక్షిణరంగంలో ముట్టడింపబడిన ఇటాలియను డివిజనులు పూర్తిగా తొలగింపబడుచున్నవి.

బ్రిటిష్‌సైన్య నష్టం

గత 10 దినములలో జరిగిన యుద్ధములో బ్రిటిషుసేనకు కలిగిన నష్టము స్వల్పమైనది కాదు. బ్రిటిషుసేన ముందుకుపోవలెనంటే త్రోవలో మాటుపెట్టబడిన అనేక మందుగనులను దాటిపోవలెను. అందువల్ల కొంత బ్రిటిషుసైన్యం నష్టము కాకమానదు.

అని రూటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు. రామెలు సేనానియొక్క జర్మను సేన అంతకంతకు దుస్థితిలోనికి వచ్చుచున్నది.

రోము, నవంబరు 6:—

మెర్సామట్రూకు ఘోకాకు మధ్య తీవ్ర పోరాటం జరుగుచున్నదని ఇటలీప్రభుత్వం ప్రకటించెను.

బర్లిను, నవంబరు 6:—

మెర్సామట్రూకు ఘోకాకు మధ్య తీవ్ర యుద్ధము జరుగుచున్నదని నేడు జర్మను అధికారులు ప్రకటించిరి.

బర్న్, నవంబరు 6:—

పోల్చయా కొండ కనుమవద్ద రామెలు సేనాని తన జర్మను సేనలతో గట్టిగా ఎదిరించి పోరాడునని, బర్లినులో మిలిటరీ అధికారులు చెప్పుకొనుచున్నారని స్విజర్లాండు విలేఖరి తెలియజేయుచున్నాడు.

ఎల్‌డాబా విమానాశ్రయం పట్టుకోబడెను

ఎల్‌డాబా విమానాశ్రయము బ్రిటిషువారిచే పట్టుకోబడెను.

శత్రువిమాన నష్టం

6 మిత్రవిమానాల నష్టంతో 55 శత్రువిమానాలు అక్టోబరు 1 తేదీ మొదలు నవంబరు 5 తేదీలోగా పడగొట్టబడెను.

శత్రునౌకా నష్టం

బెంగాలీ రేవులో శత్రువులతాలూకు ఒక పెట్రోలు నావమీదను టాబ్రూకువద్ద ఒక పత్రకనావమీదను మిత్రవిమానాలు బాంబులు వేసెను. పైవిమానదాడిలో 2 మిత్రవిమానాలు నష్టమైనవి.



కాగితం కంట్రోలు

'అర్డరు' ప్రకటన

కొత్త పత్రికలకు కేంద్రప్రభుత్వపు అనుమతి అవసరము

కాగితపుదుబారా తొలగించుటకు నిబంధనలు

న్యూఢిల్లీ, నవంబరు 7:—

భారత ప్రభుత్వమువారీ దినమున ఇండియా గజెటులో, కాగితముల ఉపయోగమునకు కొన్నివిధినిషేధముల నిర్ణయించుచు ఒక "ఆర్డరు"ను ప్రకటించిరి. అందీ క్రింది నిబంధనలు గలవు:—

(ఎ) కేంద్ర భారత ప్రభుత్వమువారినుండి వ్రాతమూలమున అనుమతి పొందియున్నదే తప్ప ఏవ్యక్తియును కొత్తగా ఏ విధమగు వార్తాపత్రికను, ప్రకటించరాదు. వార, పక్ష, మాస పత్రికలు మొదలగు వానికిగూడ ఇది వర్తించును. ఈ పుత్తరువు ప్రకటింపబడుటకు పూర్వము బ్రిటిషుయిండియాలో ప్రచురణయందున్న పత్రికల కీ నిషేధము వర్తింపదు.

(బి) ఇదివరకు ప్రకటింపబడు వార, పాక్షిక, మాస పత్రికలుగాని, ఇతర పత్రికలుగాని, ఇదివరకుకంటె తక్కువరోజుల వ్యవధిలో ప్రకటింపబడగూడదు. (అనగా వారపత్రికగ నున్నది ద్వైవారపత్రికగగాని, పక్షపత్రిక వారపత్రికగగాని ప్రకటింపబడరాదు భావము) ఇదివరకు ఒక మాసముకంటె ఎక్కువకాలము వ్యవధిలో ప్రకటింపబడుచుండెడి పత్రికను ఇకమీద ప్రకటింపగూడదు.

(సి) కేంద్రప్రభుత్వమువారు నిర్ణయించు పరిమాణముకంటె ఎక్కువ కాగితమును సదరు పత్రికల ప్రచురించుటకు వినియోగింపగూడదు.

అయితే ఈ క్లాజులందలి నిషేధాలు, 1942 సంలోపు న్యూస్‌పేపరు కంట్రోలు ఆర్డరునందు వార్తాపత్రికగా నిర్వచింపబడినవానికి వర్తింపవు.

(2-వ పేజి చూడుడు)

భారత రాజ్యాంగం

నిర్మాణం

యుద్ధంతరువాత మాట

అప్పుడు భారతజాతు లొక ఒడంబడికకు వచ్చును

సర్ స్టాఫర్డ్‌క్రిప్సు నమ్మకము

రియోడిజెనీరో, నవంబర్ 8:—

బ్రిటనులో పర్యటనం చేస్తున్న బ్రెజీలు పత్రికావిలేఖరులలో నొకరను అనాయిటు పత్రికా ప్రతినిధి లాజి మాయాగారు సర్ స్టాఫర్డ్‌క్రిప్సుగారితో మాట్లాడగా "రష్యా యిప్పుడు ఒక అఖండమైన అభివృద్ధిసమయమున నున్నదని నానమ్మకము" అని చెప్పినట్లు యిక్కడికి కేబిలు పంపిరి.

ఐరోపాఖండ వాణిజ్యంలో రష్యా యెక్కువ ప్రాధ్యాన్యం గలిగి ఉండవలెనని ప్రయత్నించునని వా రనుకొనుచున్నారా అని అడుగగా, సర్ స్టాఫర్డ్‌క్రిప్సుగారిట్లు చెప్పిరి:—

"ఈ యుద్ధం అయినతరువాత ప్రపంచమంతా యిప్పుడున్నమాదిరి కాకుండా మార్చివేయి తీరుతుంది. అప్పుడు అందులో అందరికి అవకాశాలు టవి. స్వేచ్ఛావర్తకం ఉంటుంది. కాని, రష్యా ఐరోపాఖండంలోని యితరరాజ్యాలకన్న మిన్నగా ఉండవలెననే కాంక్షతో ఉన్నదని నేను నమ్మను.

భారత సమస్య

భారతరాజ్యాంగసమస్యను గురించి సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారిట్లు చెప్పిరి:—

"భారతదేశంలోని వివిధ జాతులు న్నూ యుద్ధ మయినతరువాత నూతన రాజ్యాంగ నిర్మాణానికి కావలసిన పరిస్థితిని చేరగలరు. ఆవిషయంలో వారిలో వారు ఒక ఒడంబడికకు రావలెనని మేము నమ్ముచున్నాము. ఇంతవరకు సాధ్యము గానటువంటిది ఆనాడు సాధ్యము కాగలదు.

గుడాలు కెనారు పరిస్థితి

వాషింగ్టను, నవంబరు 7:—

అమెరికానేవలు గుడాలు కెనారు కు తూర్పుగా ముందుకు పోయెను. పశ్చిమభాగమున జపానుదాడిని తిరుగగొట్టెను. ఈ యిరువురుదాడులలో జపానుకు నష్టము చాలగల్గెను. అమెరికాసేనలు గుడాలు కెనారు ఉత్తరతీరంలో కోలీ అనే స్థానానికి దక్షిణంగా కొద్దిమైళ్ల దూరంలో లామింబావు అనే నదిని ఆరవతేదీ దాటెను. 5, 6 తేదీలలో పాయింటు క్రూజుప్రాంతంలో అమెరికాసేనల పశ్చిమభాగంమీదికి కొద్దిగా జపాను దాడిరాగా దానిని వెనక్కుగొట్టెను. పాయింటు క్రూజు దగ్గర అమెరికా నావికు లుండటంలో ఆ సేనలు రెండుమైళ్లు ముందుకుపోయినట్లు సూచనగా కెప్పవచ్చు. అమెరికాసేనలు గుడాలు కెనారులో తమస్థావరములకు తూర్పుగా ముందుకుపోతున్నారంటే నావికుల సహాయం అవసరం లేకుండానే ముందుకు పోతున్నారని అర్థము.

అంటువ్యాధుల అపాయాన్ని నివారించుకోండి



కోసుకొనినగాని, కొట్టుకపోయిగాని, యేర్పడిన దెబ్బను పుళ్లను వెంటనే ఐటియాల్‌తో కడిగితే అంటువ్యాధి ఆపాయాన్ని తప్పించుకోగలరు. కార్బాలిక్ యాసిడ్‌కన్న ఐటియాల్ అంతకు శక్తివంతమైంది. కాని అది విషం కాదు. మరకకాదు. మంటపుట్టదు.

ఐటియాల్

అంటువ్యాధులను పోగొట్టుటకు ప్రశస్తమైనది.

HEYCOCK CO.

గవర్నమెంటు ఇన్‌డస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లేబరేటరీ
మల్లేశ్వరం పోస్టు- బెంగుళూరు
మద్రాసు రాజధానికి ఏజంట్లు:—
మెసర్సు బెస్టు అండ్ కో, లిమిటెడ్, పోస్టుబాక్సు నెం 63, మద్రాసు.

పాత్తికడుపు బాధతో పోరాడుతూ వుండిన ఆమె, నుమ్మడి పండువంటిబిడ్డకు జెత్తుకొని, పండువెన్నెలవంటి కలకలలాడే నిండు ఆరోగ్యంతో నీలాగేవుకున్నట్లే, అది అనేక మందికి ఆశ్చర్యం.

కాని, అమ్చినట్లుగా ఆనందపూర్ణ ఆరోగ్యజీవనం యిచ్చే లోక్ర, అందరికీ అందుబాటులో వున్నప్పుడు యిందులో విచిత్రం యేమి వున్నదా అన్నది ఆమె యాశ్చర్యం.

భామల ఆనందారోగ్య భద్రతకు

లోక్ర

కేసరికుటీరం లిమిటెడ్-మద్రాస్.

దిక్కుతోచని అజీర్ణమును పారద్రోలి, ఆరోగ్యవంతులను, చురుకులు జీర్ణక్రియ చేయుచు లు' త్రైబసిక్ మెగ్నీషియా 'Bisurated Magnesia' లిక్విడ్‌గాని లేక కొద్ది మార్దవముగాని సేవింపుడు. ప్రపంచమంతటను డాక్టర్లు, బైసురేటెడ్ మెగ్నీషియా 'Bisurated Magnesia' ను వాడుదురు, సిఫారుచేయుదురు. లిక్విడ్‌గాని, పార్టవుగాని, టేబ్లెట్లు అందరివద్దను, ఫార్మసీలలోను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 3

కావలెను

త్రిరికసమయంలో నెలకు రు 100/- లు మొదలు రు 300/- ల వరకు సంపాదించుటకు దలచినవారు కావాలి. వివరములకు వ్రాసి కనుక్కోండి. K (2-65)

GOOD LUCK COMPANY.
(A. M. P.)
30, Nisbet Road, Lahore.

ఆమ్మకము

మాతాలూకు బెజవాడ శ్రీ రుక్మిణి బాయిల్డువయిస్ & ఆయిల్ మిల్లులో పని చేయుచున్న యాంత్రపన్ యక్ స్పెల్లర్లు రెండున్నూ యిరువదిస్టీట్లుగల ఫిల్టరుమీనను ఒకటిన్నీ అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. కావలసినవారు ఈక్రింది అడ్రసుకు వుత్తర ప్రత్యుత్తరములు జరుపవలెను. సదరు మీన నవి 9-12-42 తేదికి స్వాధీనముచేయబడును.

బెజవాడ, 24-10-42. | బచ్చు శేషయ్య & సన్సు, బెజవాడ.

జ్యోతిషము

సంవత్సర ఫలితం సెలవారీ	రు 2-8-0
సంవత్సర ఫలితం వారంవారీ	రు 10-0-0
5 ప్రశ్నలు	రు 1-8-0

జనన కైము లేదు లేక నక్షత్రం పంపవలెను. వార ఫలితములకు అడ్వాన్సు పంపవలెను.

పురుషోత్తమాచారియర్
జ్యోతిష నిలయం, నర్సాపురం, ప గో.

బవాసీరు, గర్భము సాధారణముచే నైనను 4, 5, మాసములలో విరిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్థమైంటు రిజిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యవతి" గర్భస్థమైంటు రిజిష్టర్డు గర్భము కారాదు. ఆరోగ్యమును, దీర్ఘకాల నష్టమ ప్రాణమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- లౌకికులకు రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta.
Phone South 398



"రెండో రంగమే ఉంటే హిట్లరిజం నాశనం ప్రారంభమయ్యేది"

ఒక్క రష్యా 179 డివిజన్ల నెదుర్కొవలసివచ్చెను

స్టాలిను హృదయావేదన

అక్సిసు అపజయమునకై మిత్రమండలి యేకంగా పనిచేయటం అవసరం

సోవియటు యుద్ధదర్శి వివరణ

మాస్కో, నవంబరు 6:—

"ఈ సెప్టెంబరులో రష్యాలో పోరుమండిన జర్మనుసైన్యము 179 డివిజనులు. రష్యాలో జర్మనులకు సహాయముగానున్న ఇటలీ మొదలగు దేశములసైన్యము 61 డివిజనులు. అనగా మొత్తం శత్రుసైన్యం 240 డివిజనులు (అనగా మొత్తం 30 లక్షల పైనికులు). 179 జర్మను డివిజనులలో 60 డివిజనులను, జర్మనులకు సహాయముగానున్న 61 డివిజనులలో ఇరవై డివిజనులను రష్యానుండి వేరొక యుద్ధరంగమున కాకర్షించియుండిన, అది సరియైన రెండవరంగ మనిపించుకొనును. రష్యాకు అప్పుడు వత్తిడి తగ్గియుండెడిది. మనదేశముమీద దయచేత కాకపోయినను స్వప్రయోజనములకైనను, బ్రిటను అమెరికాలు అటువంటి రెండవరంగం నేడుకాకున్న లేదైనను ప్రారంభించక తప్పదు." అని మాస్కో సోవియటులో స్టాలిను ప్రసంగించెను.

స్టాలిను ఇంకను ఇట్లుచెప్పెను:—

"ఈజిప్టులో బ్రిటను యుద్ధము ప్రారంభించుటవల్ల 4 జర్మను డివిజనులును, 11 ఇటాలియను డివిజనులు మాత్రము రష్యానుండి ఈజిప్టుకు పోవలసివచ్చెను. ఇందువల్ల రష్యాకు వత్తిడితగ్గదు."

నేను చెప్పినంతే బలమైన రెండవ రంగమును ఇదివరకే బ్రిటను అమెరికాలు ప్రారంభించినచో జర్మనీ పతనము ప్రారంభమయ్యేడిది. కాని అట్లు జరుగలేదు. అటువంటి రెండవరంగమును బ్రిటను అమెరికాలు స్వరక్షణకొరకైన ప్రారంభింపక తప్పదు.

ఇదివరకు సంగతి వేరు ఇప్పటి సంగతి వేరు

నెపోలియను రష్యాపై దండెత్తినప్పటి పరిస్థితులు వేరు. 6 లక్షల సేనతో నెపోలియను దండెత్తినను, 40 వేల సేనమాత్రమే మాస్కోను సమీపింపగలిగెను. కనుక రష్యనులకు సులభముగా విజయము చేకూరెను.

ఇదికటి ప్రపంచయుద్ధంలోను 85 జర్మను డివిజనుల సేనతో మాత్రమే రష్యా యుద్ధము చేయవలసి వచ్చెను. జర్మనీకి సహాయము చేయు ఇతర దేశముల పైనికదివిజనులు 48 మాత్రమే. మొత్తం 128 శత్రు డివిజనులు. ఇప్పుడు రష్యాలో శత్రుసేన సుమారు అంతకు రెండింతలున్నది. ఇదికటి యుద్ధములో మొదటినుండి జర్మనీ, రష్యాతోనేకాక యూరోపు పశ్చిమ భాగమున ఫ్రాన్సు బ్రిటనులతో పోరాడవలసియుండెను. అనగా మొదటినుండి రెండవరంగముండెను.

ఇప్పటి యుద్ధంలో, గత ప్రపంచయుద్ధమునన్న రెండింతల సైన్యమును ఎదుర్కొనుచున్నాము. ఇంకను రెండవరంగము ప్రారంభము కాలేదు. కనుక సులభముగా విజయము లభింపదు.

ఇంత కష్టపరిస్థితిలోకూడ మనరష్యను సైన్యము, ప్రపంచములో ఏసైన్యము పోరని రీతిగా అనేక కష్టములకోర్చి అపూర్వ ధైర్యసాహసములతో పోరుచు శత్రువును నెక్కడుచున్నది.

మాస్కో జర్మనుల ప్రధానలక్ష్యము

జర్మనుల ప్రధాన ప్రయత్నము కాకససులోని పెట్రోలుగనులను చేరుకొనుటకాదు. రష్యా ముఖ్యపట్టణమగు మాస్కోను చుట్టుముట్టి స్వాధీనపరచుకొనుటే వారి ప్రధానయత్నం. మాస్కో పడుటద్వారము వద్దకొంత సేన ఉంచి, మాస్కోను చుట్టుకొని తూర్పుగా కొంత సేనలను చేర్చి యూరాల్ పర్వతములలో మాస్కోకు సంబంధం లేకుండ అడ్డుపెట్టి తర్వాత మాస్కోపైదాడి జేయుట జర్మనుల ముఖ్యకార్యక్రమమని మా కుహనాదీగాచిక్కిన ఒక జర్మనుపైనికాధికారివద్ద దొరికిన పత్రము మూలంగా తెలిసినది. మాస్కోకు తూర్పునున్న క్యుబిషేవును, కాకససులోని బాకూనున్న మంచుగా పట్టుకొనవలె నని జర్మను సేనల కీయబడిన ఉత్తరువు ఆ పత్రములో కలదు.

స్టాలిన్‌గ్రాడు కాకససు రంగములలో శత్రువు ఇంత తీవ్రమగు యుద్ధము చేయుచున్నది ఎందుకనగా, మాస్కోరంగమునుండి సేనలను దూరంగముల కాకర్షించునిమిత్తమే. అప్పుడు మాస్కోపై దాడిచేయుట సులభమగునని అతని యోచన.

రెండవరంగం లేకపోవుటవల్ల శత్రువు కంగేసడలో తన బలమును యావద్దు స్టాలిన్‌గ్రాడు కాకసస్ రంగములలో కేంద్రీకరించి కొన్ని విజయములను సాధింపగలిగెను.

ఈ సంవత్సరపు వేసవిలో మేము కోరినట్లు బ్రిటను అమెరికాలు జర్మనీకి వేరే చోట బలమైన యుద్ధము కల్పించి రెండవ రంగము ప్రారంభించియుండినచో, జర్మనులను రష్యాలో అదుపైన ముందుకు పెట్టకుండ స్కాపుమున్న సజటామీరు ఒడ్డే స్సాలవరకైనను తరిమివేసియుండెడివారము లేదు. హిట్లరు సైన్యమును, నాజీనాయకులను చుట్టముట్టించుటకు మాత్రమే ఉద్దేశించుచున్నాము.

మా రెండవ యుద్ధాశయము, రష్యను బయిదీలను, ప్రజలను చెప్పరానివిధంగా హింసించుచున్న శత్రువాయకులను ఉచిత రీతిగా శిక్షించుట. వారి పేర్లు మాకు తెలియును.

మా మూడవ యుద్ధాశయము హిట్లరు యూరోపులో ఏర్పరపదలచు నూతన వ్యవస్థను అంతమొందించి యూరోపునుఉద్ధరించుట."

అమెరికను అభిప్రాయం

వాషింగ్టను, నవంబరు 7:—

స్టాలిను స్వయంగా రెండవరంగమును గురించి ఉపన్యసించుట కిదే మొదటిసారి. ఈ ఉపన్యాసమును గురించి అమెరికను పైనికాధికారులు గాని, ప్రభుత్వాధికారులు గాని ఏమియు చెప్పుటలేదు. చర్చిలుకు తనకు అంగీకారభావము కుదిరినట్లు స్టాలిను చెప్పుటవల్ల రష్యా బ్రిటనులకు అభిప్రాయ భేదములు లేవని విదితమైనది.

కాగితంకంట్రోలు ఆర్డరు

(1 వ పేజి తరువాయి)

ఇతర ప్రచురణముల నిషేధము

ఏవ్యక్తియు (ఎ) కేంద్రప్రభుత్వమువారి అనుమతిలేనిది - ప్రతిఫలమును పుచ్చుకొను ప్రచురణలుగల డైరెక్టరీలను ప్రకటింపరాదు. (బి) జిల్లా, పట్టణములకు సంబంధించిన "గైడ్" పుస్తకముల ముద్రింపరాదు.

పోస్టర్లు

ఏ వ్యక్తియు, (ఎ)111200 చ. అంగుళములకు మించిన "పోస్టరు"ను ముద్రింపరాదు (బి) సదరు పోస్టరు, ఈ ఉత్తరువు అమలులోనికి వచ్చుటకుపూర్వము ముద్రింపబడియున్నదే తప్ప 1200 చ. అం. లకు మించిన పోస్టరును ప్రదర్శింపరాదు (సి) ఇంచుమించు ఒకేవిధముగ ప్రచురణాంశము గల పోస్టరులను ఒకదానికొకటి 100 అడుగులకంటె తక్కువదూరములో అంటించి ప్రదర్శింపరాదు. సదరుపోస్టరులు, ఆపోస్టరులయందుదహరింపబడిన పనులకు సంబంధించి గృహములందుగాని, అట్టి గృహద్వారములయందుగాని అంటించబడియున్నచో, ఈ సబుక్లాజు వర్తింపదు.

(డి) వార్తా పత్రికల విక్రయమునకు సంబంధించిన ప్రకటనలు గల పోస్టరులను ప్రదర్శింపరాదు.

(ఇ) తియేటరులవద్దగాని, సినిమాలవద్దగాని, నృత్యశాలలయందుగాని, లేక ఇతర విధములను క్రీడావినోద ప్రదేశములవద్దగాని, అచటి వినోదములను వివరించు పోస్టరులను—పదకంటె ఏవ్యక్తియు ఒకేసమయమున—ప్రదర్శింపరాదు. (ఎఫ్) సదరు వినోదక్రీడల వద్దపై పందెములకు సంబంధించినట్టిగాని, వస్తువ్యాపారమునకు సంబంధించినట్టిగాని పోస్టరులను ముద్రించరాదు, ప్రదర్శింపరాదు.

ప్రకటనలు

ఏవ్యక్తియు (ఎ) ఏవిధమగు వస్తువుల విక్రయమునకు సంబంధించినట్టి వృత్తికిని, వ్యాపారమునకు సంబంధించినట్టిగాని ప్రచురణ "సర్క్యులరు" లను ఉచితముగా పంచిపెట్టించరాదు. ఈ నిషేధము, కేవలము పుస్తకముల విక్రయమునకు సంబంధించిన ప్రకటనలకు వర్తింపదు. (బి) ఒకే (కాలెండరు) నెలయందు 50 పౌనుల తూకమునకు మించిన "అస్వర్టైయిజింగు సర్క్యులరు" లను వుచితముగా పంచిపెట్టరాదు. (సి) వస్తువ్యాపారమునకు సంబంధించినట్టేగాక, పైపందెములకు సంబంధించినట్టియు అస్వర్టైయిజింగు సర్క్యులరును ముద్రించరాదు. పంచిపెట్టరాదు (డి) పైవ్యాపారములకు సంబంధించిన "కూపన్"లను ముద్రింపరాదు.

కాని పైపేర్కొనబడిన నిషేధములు ఈ క్రిందివానికి వర్తింపవు:—1 నేలం సర్క్యులరులు 2 ఇంష్యరెన్సు సంబంధించి సర్క్యులరులను (3) బోధకవర్గములకుగాని, చిల్లర వర్తకులకుగాని పంపబడు సరకుల కాటలాగులు (4) సీమా వివరములు (5) వాటాపత్రముల జాబితాలు, (6) విత్తనములు ఎరువులు మొదలగువానికి సంబంధించిన సర్క్యులరులు.

ఏవ్యక్తిగాని, (1) బొమ్మల కార్డులను, (2) నాల్గు అవున్సులకు మించినబరువుగల కాలెండరులను ముద్రించరాదు.

కాత్రిన్
దగ్గు తమము, ఆయాసముకు,
క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

రష్యా యుద్ధం

అలాగీర్ ఓర్డు జానికిడ్జీల మధ్య యుద్ధం

"టుయెప్సీవద్ద రష్యను విజృంభణము సాగుచునేఉంది

వరోనెజువద్ద గొప్ప జర్మనుదాడి మరలింపబడెను

స్టాక్‌హోం, నవంబరు 7:—

కాకససు తూర్పుభాగమున అలాగీర్ ఓర్డు జానికిడ్జీల మధ్య యుద్ధము సాగుచున్నది. రష్యనులు కడచిన కొలది దినముల నుండి ఇచ్చట నీరాంవేశముతో పోరుచున్నారు. అలాగీరు ఓర్డు జానికిడ్జీలు నాల్చికు నుండి ఆగ్నేయముగా గ్రాజ్నీ పోవు మార్గముగా నున్నవి.

మజ్జాపను జయించి అచ్చటి నుండి గ్రాజ్నీకి పోవు శత్రు ప్రయత్నము సరిగా సాగుటలేదు. జర్మను దాడులు నిరుపయోగమయ్యెను.

స్టాలిన్‌గ్రాడురంగం

రష్యను ప్రకటన:—

"స్టాలిన్‌గ్రాడు నగరంలో ఒకఫ్యాక్టరీ వద్ద శత్రువును తరుగొట్టి రష్యనులు స్థిరపడిరి.

స్టాలిన్‌గ్రాడున ఉత్తరమున శత్రుఘిరంసల వరుస లనేకము నాశనమయ్యెను. స్టాలిన్‌గ్రాడులో జర్మనులు యుద్ధపువడి తగ్గించి సేనలను క్రొత్తవ్యూహముగా అమర్చుచున్నారు."

శత్రు నష్టం

కాకససు స్టాలిన్‌గ్రాడు గంగాలలో నవంబరు మొదటి 5 రోజులలో 15 వేల మంది శత్రుసైనికులు మరణించినట్లు గుణింపబడినది.

వరోనెజురంగం

వరోనెజున కుత్తరమున డాన్ పడమటి తీరమున గొప్ప శత్రుదాడి భగ్నమైనట్లు రష్యను రేడియో ప్రకటించినది.

సి. ఆర్ — జిన్నా సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 7:—

శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు సోమవారంఉదయం ఢిల్లీకివస్తారని, సాయంత్రమే జిన్నాగారిని కలుసుకుంటారని తెలుస్తున్నది.

మద్రాసు, నవంబరు 8:—

సి. రాజగోపాలాచారిగారు నిన్న ఉదయం ఎక్స్‌ప్రెసులో బయలుదేరి ఢిల్లీ పోయిరి.

రీటా కుదుళ్లకు బలమిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు ముచి హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, వేనుకొరుకు ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేలకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరూ నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిసీసా దొరకును. వెల సీసా 12 అణాలు.

భారతదేశమందలి సుప్రసిద్ధ సినీమాతార లందరిచే వాడబడుచున్నది.

రీటా హెయిర్ టానిక్

క్షేమం

తపాలా, 1-9-42

INDIAN POST

గూండాలు మనలను దోస్తున్నారు

10X3

పోస్టాఫీసులూ, తపాలాసంచులూ, రైలుస్టేషనులూ తగలబెట్టడంవల్ల బాధపడేది మన నీదలేగాని ప్రభుత్వంకాదు. రైలుమార్గాలూ, రోడ్లూ, తంతులు మొదలైనవి ఈవిధంగా నాశనంకావటం జాతీయవాదులెన్నడూ ఆమోదించలేరు. ఈ గూండాలు పైపెచ్చు హంతకులుకూడానూ.

గూండాలు భరతమాతకు అపఖ్యాతి తెచ్చారు. గూండాలు చెలరేగినంతవరకూ మనకు స్వాతంత్ర్యం లభించే యోగ్యతలేదు.

గూండాలను అణచడానికి కేవలమూ పోలీసులూ, సిపాయీలూ మాత్రమే పూనుకుంటే. నిరపరాధులుకూడా బాధపడక తప్పదు. మనప్రజలు తమకు తామైపూనుకుంటే గూండా పరిపాలన అతి శీఘ్రంగా అంతమవుతుంది.

స్థానిక కాపలాసంఘాలూ, స్వయంసేవకుల గస్తీలూ ఏర్పాటుచెయ్యండి.

గూండాలను నిరోధించండి

CPU.61.TG

ఈ బలవర్ధకాహారంలో మీకు మంచి పుష్టికల్గించు శక్తి గలదు

సన్నగిల్లి బక్కచిక్కినవారికి పుష్టి నిచ్చు ముఖ్యమైన ఖనిజ లవణాలు, విటమిన్లు యిందులో వున్నవి.

ఈ బలవర్ధక ఆహారముయొక్క అనుపాన మౌతానులోని ఖనిజాలు, విటమిన్లు మీ శరీరానికి పుష్టినిచ్చును. మీ శరీరానికి ప్రతిరోజు ముఖ్యమైన యీ ఖనిజలవణాలు, విటమిన్ బి మిక్చర్ అవసరము. ఆరోగ్యానికి అవసరమగు యీ అమూల్యమైన వస్తువులను వైకల్పు యిస్తుంది. వైకల్పులోని ఖనిజ ఆహార విలువ అత్యద్భుతమైనది. ఒక వారంలో 49 కోడి గుడ్లలో నుండునంత కాల్షియాన్ని, 161 పౌనుల నారింజకాయలలో నుండునంత లోహాన్ని, 28 పౌనుల వెన్నలోనుండునంత భాస్వరాన్ని, 7 పింటుల పాలలోనుండునంత బి విటమిన్ను యిస్తుంది. ముఖ్యమైన 12 ఖనిజలవణాలలో 9 లవణాలున్న, అమోడిక్ ఆహారం, బి విటమిన్లు యీందులో వున్నవి.

ఈ ఖనిజాలన్ని మీ శరీరంలో చొచ్చి క్రమేణ బలాన్నిస్తవి. మీకు బలవర్ధక, నరాలు దృఢంగావుండి, ఆలసట పోగొట్టగానూ, బలహీనత బలంగాను మారును.

మ్రింగటానికి, చప్పరించటానికి వైకల్పు యిస్తాను పిల్లలు గా దొరకును.

"కొత్త ఆరోగ్యం, పుష్టిబలం యెట్లా సంపాదించుకొనేది," అను పుస్తకం ఉచితం! ఉచితంగా పంపబడును.

దీనివారికి వ్రాసి తెప్పించుకొనుడు.

ముల్లర్ అండ్ ఫిల్సు (ఇండియా) లిమిటెడ్,

డిపార్టుమెంటు, (53)4..L-11)

15, సుంకురాంచెట్టి వీధి, మద్రాసు.

మహా సూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది

తు॥ 1-కి రు. 5.

ఆర్షరసాయనశాల, ముక్త్యాల.



నాసిక్‌లో గోదావరి నది

ప్రతిదినము వందలకొలది యాత్రికులు తమ పాపవిమోచనకొరకు నాసిక్ పోయి పవిత్ర గోదావరిలో స్నానము చేయుదురు.

భారతదేశము నందంతటను వేలకొలది ప్రజలు తమ దేహముమీది మైలను తీయుటకు ప్రతిదినము హమాము సబ్బును ఉపయోగిస్తారు.

దీనిలో క్రొవ్వు ఏమాత్రమును లేదు.

టామ్‌కో సేల్సు డిపార్టుమెంటు

మద్రాసు-నికింద్రాబాదు.



హమాము

స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు

"వివేకవతియగు బాలికకు (నవీన) మార్గదర్శిని....."



రికార్డు మినియేచర్ రిస్టవాచి

"కార్డు" దృఢముగా నిర్మింపబడినది. అందమైన డిజైనుగలది. ప్రయోజనము అందముతోకూడ విచేకవతియగు ప్రతిబాలికకు యిది మిక్కిలి తృప్తికరముగా నుండును. డిజైనులోను, కాలము సూచించుటలోను, ఆకారములోను, మనుగడలోను యిది నవీనయంత్రికారుల శిల్పనైపుణ్యమునకు తార్కాణముగా నుండును.

ప్రత్యేకమైన లీవర్ మూవుమెంటు, నాన్‌మాగ్నెటిక్ ఎస్కేపుమెంటు, కాంపెన్‌సేటింగ్ బాలెన్సు హెయిర్‌స్ప్రింగ్, 15 జీవితకాల రూబీజాయిలు, అందమైన కేసులు, దయగల్గిన ఆకారములలో దొరకును. 3 సం॥ గ్యారంటీ. రోల్డుగోల్డు రూ. 65/- పురుషులకు రూ. 80/- ప్యాకింగ్, పోస్టేజి అధికం.

KHADER & YOUSUF BROS.,

GOVERNMENT CONTRACTORS

58/59, ARATTAN BAZAAR ROAD, MADRAS.

కీ॥ శే॥

కుప్పావె కటప్పయ్యశాస్త్రిగారు

బెజవాడ, నవంబరు 3:—తెర్కి మీమాంస వ్యాకరణ వేదశాస్త్రములందు గొప్ప పాండిత్యము కలిగినటువంటిన్ని ఈ సంవత్సరం విజయదశమికి స్వధర్మ స్వరాజ్య సంఘమునందు జరిగిన వేదపరీక్షలకు పరీక్షాధికారిగా వచ్చినటువంటిన్ని కుప్పా వెంకటప్పయ్యశాస్త్రిగారు వారి 29 వ సంవత్సరమునందు బెజవాడలో మొన్నటిరోజున చనిపోయిరని తెల్పుటకు విచారము కలుగుచున్నది.

వేదసంస్కృతకళాశాల మూయబడెను

నెల్లూరు, నవంబరు 3:—కళాశాలలో సాధ్యాయులను సాంగవేద భాస్కర బ్ర. శ్రీ. కుప్పా వెంకటప్పయ్యశాస్త్రిలవారు నవంబరు 1 న దివంగతులైనందున వారి యాత్మశాంతికై పరమేశ్వరుని ప్రార్థించుచు కళాశాలోపాధ్యాయవర్గము, విద్యార్థిబృందము సంతాపమును వెలిబుచ్చి 3. నేడు కళాశాల మూయబడెను. (స్వ.వి.)

బెజవాడ తాలూకా యూత్ ఒలింపిక్ స్పోర్టస్

యీనెల 13 తేదీనుంచి పై ఆటలు ప్రారంభమయి మూడురోజులవరకు పెనమకూరు గ్రామంలో జరుగుతాయి. తాలూకాలోని అందరు యువకులు పోటీపం దెయులలో పాల్గొనగోరుచున్నారు. అప్లికేషనులు 8 తేదీ సాయంత్రంకు కనకమేడల గంగయ్యగారు, పెనమకూరు (పోస్టు) ఉయ్యూరు అనే చిరునామాకు పంపాలని కార్యదర్శి వ్రాయుచున్నారు.

శ్రీ పాండురంగస్వామివారి బ్రహ్మోత్సవములు

ఈ ఉత్సవములు కీర్త సంకీర్తనేత్రము చిరకల పూర్ణిలో నవంబరు 17 కార్తీక శుద్ధ దశమి మొదలు పూర్ణిమ 22 వరకు యథావిధిగా జరుగగలవు. భక్తజనులెల్లరు శ్రద్ధతో లిఖించిన శ్రీ విఠల్ నామములు ఉత్సవ సందర్భమున, సమర్పించవచ్చును. శ్రీ విఠల్ నామములు గజేంద్ర అంబారి ఉత్సవము జరిగినపిదప స్వామివారికి సమర్పించబడును.

సహస్రకోటి శ్రీ విఠల్ నామసంతతయజ్ఞము ప్రపంచశాంతి అయినపిదప జరుగగలదు- అని భక్తనరసింహం వ్రాయుచున్నారు.

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

నవంబరు 9 వ తేదీ మొ॥ 15 వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనునుగాన ప్రమాణములుగనెంచరాదు.]

గ్రహస్థితి

రవి, శుక్ర, బుధ, కుజులు (తుల) చంద్రుడు (తుల, వృశ్చిక, ధనుస్సు, మకరములు) గురువు (కటకము) శని (వృషభము) 11 వ తేదీ ఉదయము కుజ, బుధ సమాంశ. 13 గురు వక్రం.

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి

పట్టు నిలచియుండును. ఉన్ని 3% వరకు హెచ్చును. తులయందు కుజ బుధ సమాంశ తదుపరి ప్రత్తి ప్రోత్సాహకరముగ యుండగలదు. స్పెక్యులేషన్ ప్రోత్సాహకరముగా జరుగదు. 11 వరకును పంటకు క్రయవిక్రయములు కలుగును.

బంగారు - వెండి

బంగారు 10 తర్వాత చలామణి 1-0-0 వరకు హెచ్చును. వెండి క్రమేణా వారాంతము లోపల రు 110 లకు పైన యుండును.

వాటాలు

జాగ్రత్తతో గమనించుట అవసరము. 11 తర్వాత చలామణి అస్థిరముగయుండి క్రయవిక్రయములకు కష్టముగాయుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

పొల్లు ధాన్యములు (వరి, గోధుమలు) కొద్దివారలతో నిలచియుండును. నూనె దినుసులు (అవిశెలు, వేరుశనగ, ఆముదము) 11 తర్వాత నిలచును. మసాలా దినుసులు, చక్కెర కొంచెము హెచ్చును.

వర్షము

14, 15 తేదీలయందు దక్షిణ - పూర్వ జిల్లాలలో వర్షము కురియును.

శుభముహూర్తములు

4 ఉదయం 4-30 గంటలకు కన్యాలగ్నమునకు నూతనయత్న ప్రయాణాదులకు రహితం.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 9 తప్ప ముఖ్య పరిష్కారాల్లో, వృత్తి వ్యాపారాల్లో అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసి యుంటుంది. అనవసర వ్యయానికి, అయిన వారితో అభిప్రాయభేదాలకూ, అనారోగ్యానికి డబ్బు కెకుబడీలో కలతలకూ అవకాశం యుంది. ప్రయాణంలో డబ్బు జాగ్రత్తగా యుంచుకోండి. స్థిరాస్తి పరిష్కారం 9, 15 లలో తప్పవద్దు. స్పెక్యులేషన్ లాభకరం. 9 కులాసా, 10, 11 అజీర్ణబాధ.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

ఈ వారాంతంలో ఆత్మకార్యాల్లో, కాలవిలంబం ఆటంకం ఏర్పడినా ముఖ్య వ్యవహారాలన్ని 11 లోపుగానే అనుకూలంగా ముగించుకో కలుగుతారు. ఉద్యోగం, సామాజికవ్యవహారాలు ఉత్సాహంతో జరుపుకోకలుగుతారు. పై అధికారుల మెప్పుకలుగుతుంది. ధైర్యంతో ప్రతికక్షులను ఎదుర్కోడం ఏర్పడుతుంది. ప్రయాణం, స్పెక్యులేషన్ 14, 15 వద్దు.

10, 11 ప్రయాణం, కర్చు, 16 పైత్యవికారం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో లగ్నపంచమంలో గ్రహబలం మీకు ప్రోత్సాహకరంగా కాన్పించినా క్రూర, శుభ మిశ్రమంవల్ల పరిస్థితులను ముందుజాగ్రత్తలు చక్కించి ముందుకుపోండి. ఇష్టుల ఆరోగ్యాన్ని గమనించియుండడంవల్ల మేలు కలుగుతుంది. ప్రయాణయత్నం 12, 13 లలో కాని సాగదు. ఇతరుల పొరుగువారి మనస్సివ్వవద్దు. ఆరోగ్యం బాగా యుంటుంది. స్పెక్యులేషన్ లాభకరం. 9 మనోవ్యాకులం, పైత్యవికారం, 13 వినోదం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో గ్రహబలం మీకు ఎంతో ప్రోత్సాహకరం. యత్నకార్యాల్లో ఆటంకాలూ, కాలవిలంబం ఏర్పడినా లక్ష్యం చేయక ముందుకుపోవడం అవసరం. ప్రతికక్షులు ఓడింపబడుతారు వృత్తి వ్యాపారాల్లో మేలూ, ఉద్యోగంలో వృద్ధి, పైవారి వలన ప్రోత్సాహంకలదని సూచనలున్నవి. ప్రయాణంసాగదు. స్పెక్యులేషన్ లభించదు, నూతనయత్నం, ముఖ్యకార్యములు ముగింపు 13, 15 లలో లాభకరం.

సింహం

(ముఖ పుబ్బ ఉత్తర 1 పాదం)

లగ్న తృతీయంలో ఈవారపు గ్రహబలం ప్రథమంలో కొంతశ్రమకూ, యత్నకార్యాల్లో పట్టుదలకూ అవకాశం కలిగించినా, క్రమేణా మీ పరిస్థితులను బాగుపరచుటకు అనుకూలిస్తుంది. లభించిన అవకాశాలను జారవిడువకండి. ధీర్ఘలేనివారు హేళనచేస్తారు. లక్ష్యం చేయవద్దు. చదువుసాగదు. ప్రయాణం వెనుకబడుతుంది. స్పెక్యులేషన్ వద్దు.

10 శ్రమ ఇరుగుపొరుగు తగాదా.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు.)

ఈ వారంలో లగ్నద్వితీయంలో గ్రహబలం అనేకక్లిష్టపరిస్థితుల్లో మిమ్ము పరీక్ష చేస్తుంది యథార్థవాదనకు ఆటంకం, నియమానికి భంగం, మాటల్లో ఉద్రేకం, ఆర్థిక ఒత్తిడి, లేక పరిష్కారాల్లో తగాదా ఏర్పడేసూచనలున్నవి. కంఠము మంటగా యుంటవి. ప్రయాణం లాభించదు అనవసర కర్చులు కలుగుతవి. స్పెక్యులేషన్ లాభకరం.

తుల

(చిత్త 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

గురుపుదయవల్ల ప్రస్తుతం మీ ఆరోగ్య ఆర్థిక స్థితులు ప్రోత్సాహకరంగా యున్నా లగ్నంలో శుభ, క్రూర గ్రహసంబంధం అనేక పరిస్థితుల్లో జాగ్రత్త అవసరం అని సూచిస్తుంది. ప్రయాణంతో కూడిన వృత్తి మిగుల లాభిస్తుంది. మాటలూ వ్రాతలూ మిగుల ఆకర్షణీయంగా యుంటుంది. సేవకులతో తగాదా, పైవారితో అభిప్రాయ భేదం కలుగవచ్చు. స్పెక్యులేషన్ లాభించదు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో ద్వాదశంలో గ్రహబలం మీ స్థితి గతులను ఏకాంతంగా చర్చించుకొని యత్నకార్యాల్లో ఇతరులను నమ్మక మీ అంతరాత్మ సూచించినట్లు నడచుకోవడం అవసరం అనిసూచిస్తున్నది. ప్రయాణం అనుకున్నట్లు సాగదు. 10 దాకా ఆరోగ్యం బాగా యుండదు. 13, 14 లలో మనస్సు గడిబిడిగా యుంటుంది. చురాస్తి, పరిష్కారం వద్దు. 9 అపవాదు, శ్రమ. 13 ఖర్చులు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఈవారంలో గ్రహబలం క్రమేణా మీ యత్నకార్యాలలో తగినంత ప్రోత్సాహాన్ని కలిగించి తీరుతుంది. లగ్నాధిపతి అష్టమంలో ఉన్నా స్వోచ్చంలో మీకు శుభాన్ని కలిగిస్తాడు. అవకాశాన్ని వినియోగించుకోవడం మీలో ఉంది. మీ ఊహలు సరిగా యుంటవి. ఇతరులను ఆకర్షించ కలుగుతారు. శుభకార్యయత్నం అవుతుంది. ప్రయాణం 13 తర్వాత లాభకరం. 15 శుభవర్తమానం, ఉత్సాహం.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో అంగారకదృష్టివల్ల కొంత ఆటంకాలకు వీలున్నా గురుబలం, రాజ్యంలో రాజ్యభాగ్యాధిపులష్టితి, కుటుంబ, ఆరోగ్య ఆర్థికస్థితుల్లో ప్రోత్సాహాన్ని కలిగిస్తుంది. బంధుమిత్రులు చేరుతారు. ఉత్తరప్రత్యుత్తరాలవల్ల మేలు కలుగుతుంది. యథార్థంగా నడుచుకో కలుగుతారు. ప్రయాణం సాగదు. నూతనయత్నం 9, 10, 13 లాభకరం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

లగ్నాధిపతి సుఖంలోయున్నా, భాగ్యంలో గ్రహబలం ప్రోత్సాహకరంగా కాన్పించినా మీ పనులు చాలా తారుమారుగా యున్నవి. ఆదాయంకన్న వ్యయం హెచ్చుటంవల్ల మీ పరిస్థితులను జాగ్రత్తగా గమనించియుండండి లగ్నాధిపతి పరకంవల్ల నమ్మినవారు విడనిపోవడానికి, శ్రమకు తగినఫలం అందకపోవడానికి వీలున్నది. ప్రయాణం సాగదు. స్పెక్యులేషన్ లాభించదు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

తృతీయ, పంచమాల్లోయుండే శని గురువులు కొంత లాభించినా ఇతర గ్రహబలం ఈ వారంలో మంచికు మూలెడుపోనే జరుగకపోలెడుతాని సూచనలున్నవి. శుభకార్యయత్నం వాయిదాపడుతుంది. బంధువులతో మనస్పర్థ ఇరుగుపొరుగుతో తగాదా ఏర్పడవచ్చు. చెడ్డకలలు కంటారు. కంగ్లు మంగా యుంటవి. ప్రయాణం సాగదు. స్పెక్యులేషన్ లాభకరం.

దీపావళి! దీపముల పండుగ! తళతళ మెరయు వేలకొలది దీపముల బారులు మీ ఇంటికి శోభను చేకూర్చును; మిరుమిట్లు కొలుపు బాణసంచాకాల్పులు; పిల్లల ఉత్సాహభరితమయిన నవ్వులు: ఇది కుటుంబమంతయు ఒకచోట సుఖముగా కలిసి ఆనందించు సమయము. ఈ పండుగనాటి సాయంకాలమువేళ ముఖ్యముగా ఉండవలసిన ప్రధాన విషయము టీ—ప్రతి యొకరికిని—సంతోషదాయకమయినది. మీ అప్తులకు, ఇష్టులకు ప్రతి పెద్ద పండుగకు—గొప్ప పానీయము—టీ యొసగుడు.

ఇండియన్ టీ

గొప్ప పండుగకు గొప్ప పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది

151 A

ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది



ఉత్తేజకరమైనది

సేదదీర్చును

జాకూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్

LTR 32

40 లక్షల రూపాయిలా ఆస్థులు కలిగియున్న "ఆంధ్ర" భీమా పట్టాలు యీ క్లిష్ట సమయములో మీకు రక్షణ యొసగుచున్నవి

మామూలు ప్రజలకు యుద్ధ పరిస్థితులలో గూడ అదనపు ప్రిమియం లేదు

భీమా చేయువారికి చక్కని సలహాలు ఉచితముగా యివ్వబడును

నేజేవ్రాయుడు:

ది ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

బందరు.

సమర్థతగల ఏజెంట్లగు చక్కని అవకాశములు ఉన్నవి.

మా ఆఫీసులు:

బరంపురం (బెంగాల్) బరంపురం (Xంజాం) లాహోర్, నాగపూర్, మద్రాసు, ఎర్నాకులం, అనంతపురం, బెజవాడ వగైరా.

జమున మూలికామలం

పుండ్లు, గోత్రలు, కాలుపులు, గజ్జి, కర్పూరం, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, పక్షవాతం, యిలా అని అనే సమస్తచర్మ వ్యాధులు మాన్పుటకు దీనికి మించినది లేదు యని చేసిన హిందూదేశము వంకటరాయ ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును.

పెద్ద డబ్బీ రు. 0—12—0
చిన్న డబ్బీ రు. 0—2—6

తయారు చేయువారు :—

పిలే కెమికల్ వర్క్స్,
సంతాల్ (ఇండియా.)

Allenburys

అలెన్‌బరీస్‌వారి పేరొందిన సరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలంలో అసలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన, యీ సరకులు, సదుపాయం లేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా సరఫరా అగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

సాగర్‌లో ప్రదర్శింపబడు చున్న "అప్నాఘర్‌లో" ఒక దృశ్యం

ఈ వారపు చిత్రాలు

న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—"టాపర్ రిటరన్స్" అనే హాల్‌గోన్ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. కొనాల్డుయంగ్, బ్లీల్‌బ్రూక్ ప్రధానధామి కలను నిర్వహించారు.

* * *

న్యూగ్లోబ్—"పిక్ ఎండ్ ఇన్ హవానా"

* * *

రాక్సీ—"నవున్ అజ్ఞాంతైనా మే" నవం 3 తేది మొదలు 'Lillian Russel'

* * *

వెస్టెండ్:— ఎడ్వర్డు జి. రాబిన్‌సన్ నటించిన "ది సీవుల్ఫ్" అనే చిత్రం శనివారం నుంచి ప్రారంభం.

కాసినో "ది డెవిల్ డాన్" నైమానిక యుద్ధానికి సంబంధించిన ఈ చిత్రంలో ఫ్రాన్సిస్ యల్ సల్లివాన్, డిబోరా కెర్ రోలాండ్ కల్వర్ మున్నగు నటీనటులు పాల్గొన్నారు.

* * *

సాగర్—"అప్నా ఘర్" (హిందీ)

* * *

సెలెక్ట్:— "భారత్ మిలాప్" (హిందీ)

* * *

వెల్లింగ్టన్—"నందనార్"

* * *

స్టార్— 'బసంత్'

డా॥ ఏజెళ్ల శ్రీరాములుగారి నియామకము

తెనాలి, నవంబరు 8:—

ఢిల్లీలో ఈ నెల 21 వ తేదీన జరుగు ఇండియా గవర్నమెంటువారి వ్యవసాయ పరిశోధనసమితి (పశువైద్యశాఖ)లో మదరాసు రాష్ట్రమునుండి అభినవ సహదేవ పశువైద్యాచార్య డా॥ యేజెళ్ల శ్రీరాములు చౌదరి ఎ. వి., ఎల్. ఎమ్ ఎస్. గారు గౌరవసభ్యులుగా నియమింపబడిరి.

సంపాదకలేఖలు :

సాముదాయిక జరిమానాలు

నడిపాడ తాలూకాలోని నడిపాడ, జగ్గయ్యపేట, పురుటూరు, నెమ్మకూరు, కొరిపెర్ల, గంగాధరపురం, అంగలూరు, వెంట్రప్రగడ, చౌటపల్లి, చిత్తవోలు, ఘంటసాల, జమీదింటకురు, పెదపారుపూడి, కొమరవోలు, ఎలమర్రు, అడ్డాడ, రామనపూడి, నేరిపేట్పూరు, మొత్తం 17 గ్రామాలకు 15750 రూపాయలు సాముదాయిక జరిమానాలు ప్రభుత్వం విధించింది. ఎవరో కొద్దిమంది వ్యక్తుల చర్యలకు సాముదాయికంగా ప్రజాసామ్యాన్ని శిక్షించడం చాల అన్యాయం.

మానవ జీవితావసర వస్తువులు ఖరీదులు విపరీతంగా పెరగడంవల్లను అసలు వస్తువులు దొరకక పోవుటవల్లను ప్రజలు అనేక బాధలకు లోనవుతున్న యీ సమయంలో అకారణంగా ప్రభుత్వం యీ జరిమానాలు విధించుటం విచారకరమైన విషయం. కావున ప్రభుత్వం వెంటనే యీ ఆర్డర్లను రద్దు కావించవలసినదిగా కోరుచున్నాను.

కానూరు బలరామయ్య,
నడిపాడ తా॥ రైతుసంఘం అధ్యక్షుడు.

* * *

తక్కువనూనెతో ఎక్కువకాలం దీపము వెలుగు విధము

ఒక గ్లాసులో సగమువరకు యిసుక పోసి, మిగతాసగము నీళ్లుపోసి, ఒక తులము వేరుశనగనూనె గాని, కొబ్బరినూనె గాని పోసి, ఒక సన్నటి పుడకకు, సన్ననిగుడ్డ గాని, దూదిగాని, నిడువునా చుట్టి, యిసుకలో గ్రుచ్చి వెలిగించవలెను. 1 తులము నూనె 8 గంటల కాలము వెలుగును.

గ్రంథి సంగరాజు,
కొప్పూరు, పశ్చిమ గోదావరి.

ఆచార్యరంగా డెటిన్యూ

బందరు సబ్‌కోర్టు పికెటర్ల అరెస్టు

గిద్దలూరు పంచాయతీబోర్డు ఆఫీస్ సోదా

(మా విలేఖరులవద్దనుండి)

నిడుబ్రోలు, నవంబరు 6:—

శ్రీ ఆచార్య రంగా యం. యల్. ఏ. గారిని నిన్న పొన్నూరునుంచి గుంటూరు మీదుగా అలీపూరు సెంట్రలు జైలులో డెటిన్యూగా నుంచుటకు తీసుకొనిపోయిరి.

ఆచార్య రంగాగారి యింటిని "గోభూమి" నిన్నసాయంత్రం బాపట్ల సర్కిలు యిన్‌స్పెక్టరు, పొన్నూరు సబ్ ఇన్‌స్పెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఇండియా డిఫెన్సురూల్సు 129 రూలుకింద జారీచేసిన సర్చివారంటుమీద సోదాచేసి కొన్నిపత్రములను పట్టుకొనిరి. సోదాసమయమున భారతీదేవి రంగాగారు జి. యల్. నారాయణగారు ఉండిరి.

బందర్లో అరెస్టులు

నవంబరు 6:—

కిందటినెల 26 వ తేదీ బందరు సబ్‌కోర్టులో పికెటింగు జరిపి జిల్లాఅధికారులకు ఆక్షేపణకరమైన లేఖలు వ్రాసి, జిల్లామేజస్ట్రేటు నిషేధాజ్ఞ నుల్లంఘించినందులకు ఇండియా డిఫెన్సురూల్సు 34 రూలుకింద యివ్వాళ మధ్యాహ్నం శ్రీ కంభంపాటి రాధాకృష్ణమూర్తి, వినంపూడి శ్రీనివాసులు, తలగడదీవి సత్యనారాయణ, గరజ వీరాస్వామి గారలను రాబర్టుసన్‌పేట సబ్‌ఇన్‌స్పెక్టరు వై. నూరయ్యచౌదరిగారు అరెస్టుజేసి సబ్‌జైలులో రిమాండునం దుంచిరి.

నిడుబ్రోలు

నవంబరు 6:—కావూరువాస్తవ్యులైన నాగళ్లరామకోటయ్య, కందెపురమణయ్య తుమ్మల వెంకటకృష్ణయ్యగార్లకు, నిషేధకరపత్రములు పంచినందులకు తెనాలిడిప్యూటీ కలెక్టరుగారు శిక్షయున్నూ, జుల్మానా విధించిరి. ఆజుల్మానా వారు కట్టనందున నిన్న చందోలు పోలీసువారు పైముగ్గురు తాలూకు ఆస్తి జప్తుచేసిరి. అందులో ఒక రాలీసైకిలు వగైరాలు గలవు.

గిద్దలూరు పంచాయతీ బోర్డు ఆఫీసు సోదా

నంద్యాల, నవంబరు 6:—

కోయిలకుంట్లతాలూకా గోస్పాడుగ్రామమున బోర్డు ఎలిమెంటరీ మిడ్లిస్కూలు ఉపాధ్యాయులగు శ్రీయుత తంబళ్లి అయ్యపరాజుగారి గృహమును పోలీసువారు సోదాగావించిరి గాని, ఆక్షేపణకరమగు కరపత్రము లేమియును దొరకలేదు.

కంభంతాలూకాయందలి తురిమళ్లగ్రామమున శ్రీయుత గోసలదిన్నె వెంకటరెడ్డిగారి గృహమును పోలీసువారు సోదాజేసిరి. శ్రీయుత వెంకటరెడ్డిగారిని రాచర్ల పోలీసు స్టేషనుకు పిలుచుకొనిపోయి, అనంతరము నెనుకకు పంపించిరని తెలియవచున్నది. శ్రీయుత సద్దల సుబ్బారెడ్డిగారి గృహము కూడా ఆగ్రామమున సోదాజేయబడెను గాని ఆక్షేపణకరమగునవేమియును దొరకలేదని తెలియుచున్నది.

గిద్దలూరుయందు గొప్ప భూస్వామియు, పంచాయితీ బోర్డు అధ్యక్షులు నగు శ్రీయుత దప్పిలి రంగారెడ్డిగారి గృహము కూడా సోదాచేయబడినట్లును, పంచాయితీ బోర్డు ఆఫీసుకూడా సోదాచేయబడినట్లును ఆక్షేపణకరమగునవేమియు లేనట్లును దెల్పబడుచున్నది.

హిందూపురం విద్యార్థుల విడుదల

పెనుకొండ, నవంబరు 5:

ఈ డివిజన్ హిందూపురం మ్యునిసిపల్ హైస్కూలు, 4 వ ఫారం విద్యార్థి యగు ఆర్. బి. అనంతరాజయ్య అను నతడు సదరీ హైస్కూలుపై రాళ్లు రువ్వనని హిందూపురం పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు సదరీ విద్యార్థిపై ఇండియారక్షణ చట్టముక్రింద కేసులో గడచిన నెల 10 వ తేదీ సదరీ విద్యార్థి యిచట డిప్యూటీకలెక్టరుగారి ఎదుట క్షమాపణ వ్రాతమూలకముగా యిచ్చుకొనగా, అతడు జామీనుపై విడుదల కాబడి యీనెల 2 వ తేదీ హాజరుకావలెనని యుత్తరువు చేయబడెను. అందుపై యీనెల 2 వ తేదీ డి. క. శ్రీ డి. ఆర్. సుందరంగారు, తాను యిచ్చిన క్షమాపణ గవర్నమెంటువారిచే అంగీకరింపబడినదని తెల్పుచూ విడుదలచేసిరి. అట్లే పైహైస్కూలు 5 వ ఫారం విద్యార్థి సి. మునియప్ప అను నతడుగూడా విడుదలచేయబడెను.

ఇండ్లసోదాలు

శివపురములక్రిందట యీయూరి పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు, వారిసిబ్బందియు, యీతాలూకా పెడబల్లిగ్రామమున నున్న మాజీ డి॥ బోర్డుమెంబరును, రాయలసీమ గ్రామోద్యోగులసంఘపు అగ్యతులును అగు శ్రీ ఎ. చిదంబరరెడ్డిగారి యిల్లు సోదాచేసిరి. కాంగ్రెసు విషయములకు సంబంధించిన కరపత్రములు కొన్ని తీసికొనిపోయిరని తెలియుచున్నది.

అ. భా. కాం. సంఘం దనం ప్రభుత్వస్వాధీనం

బెల్గాములో పోలీసుకాల్పులు

ఉత్తరదేశ పరిస్థితి

బొంబాయి, నవంబరు 7:—

భారత కాంగ్రెసుసంఘంవారు బొంబాయిలో బాచరాజు కంపెనీవారి వద్దరు 1139F-6-0 లు వుంచారు ఈమొత్తము సంతమ బొంబాయిదొరతనమువారు వశపరుచుకున్నారు.

నేడు (7వ తేదీ) బొంబాయిలో కాటన్ ఎక్స్ఛేంజి భవనములో వక ప్రమాదకరమైన బాంబు కనపడ్డది. అది పేలకమునుపే పోలీసువారు దానిని తీసుకొనిపోయినారు.

ఈ వాళ మధ్యాహ్నము కొందరు బొంబాయిలో గిర్గాంపోస్టాఫీసులో ప్రేలుడు వస్తువులను గిరాటు వేశారు.

బొంబాయి రాజధానిలో ఆక్టోబరునెల 27వ తేదీన థానాజిల్లాలో పలఘరుకు బొయి సరుకుమధ్యను వక బ్రేయిను పట్టాలమీద నుంచి తొలిగింది.

28 వ తేదీన తూర్పుఖాందేషు జిల్లాలో రావేరుకు వఘడుకుమధ్యను మావక బ్రేయిను పట్టాలనుంచి తొలిగింది.

ఈ నెల మొదటి తేదీ నినాడారాజిల్లాలో కిరలోస్కర్‌వాడికి భిలావాడికి మధ్యను మరివక బ్రేయిను పట్టాల నుంచి తొలగింది.

ఈ మూడుస్థలములలో కొందరు పట్టాలను తొలగించుటవలనకే యీ మూడు బ్రేయినులు పట్టాలమీదనుంచి తొలిగాయి పిరి జాడను తెలిపినవారికి వక్కొక్క స్థలమునకు ప్రత్యేకముగా రు 5000 లు మొత్తము రు 15000 లు బహుమతి యియ్యబడునని బొంబయి దొరతనమువారు ప్రకటించారు.

కర్నాటకం :

ధార్వారు, నవంబరు 7:—

ధార్వారులో యీ నెల 5 తేదీ రాత్రి కొందరు కమనకట్టు పోలీసుస్టేషనుకు నిప్పుపెట్టారు. దానిలో కొంతభాగము కాలిపోయినది.

ఆ రాత్రే గరసుకు సమీపమున నున్న డాకు బంగళాను కొందరు దుష్టులు కలిగించారు.

గరసుకు సమీపమున ఒకపోస్టులు రన్నరును కొట్టినందుకు ముగ్గురిని అరెస్టుచేసి విచారణ నిమిత్తంధార్వారు తీసుకొనివచ్చారు.

బెల్గాంగ్రామంలో పోలీసుకాల్పులు

ఈనెల 5 వ తేదీ వుదయమున ఒక పోలీసు ఆఫీసరు పోలీసు దళముతో బెల్గాము జిల్లాలో ఆథని తాలూకాలో ఖవుకుపోవు గ్రామమునకు వెళ్లారు. హిందలాగా సెంట్రలు జయిలునుంచి తప్పించుకొని పోయిన ఖైదీలు కొందరు యీ గ్రామములో వున్నారని తెలిసినందున వారిని అరెస్టు చేయుటకే పోలీసువారా గ్రామమునకు వెళ్లారు. గ్రామస్థులు పోలీసువారితో పోరాడారు. పోలీసు ఆఫీసరుకు ప్రమాదకరములైన గాయములు తగిలాయి. అతనిని బెలగాము హాస్పిటలుకు తీసుకొనివెళ్లారు. అటుపిమ్మట పోలీసువారు గ్రామస్థులమీద తుపాకులను కాల్చారు. వారిలో వకడు చనిపోయాడు. ఆరుగురికి గాయములు తగిలాయి వారినందరిని జమఖండిహాస్పిటలుకు తీసుకొని వెళ్లారు.

ధార్వారులో పెషన్సజడ్జికోర్టులోకి వల్లి యిద్దరు యువకులు అక్కడ కరపత్రములను పంచిపెట్టారు. వారిలో విమలసులవాడి కన్యగారికి రు 50 లు జుల్మానా లేక వక నెల ఖైదూ వేయబడెను.

అహమదాబాదులో బాంబులు

అహమదాబాదు, నవంబరు 7:—

ఈనెల 6 వ తేదీ రాత్రి అహమదాబాదులో ఎలిసు బ్రిడ్జివద్ద ఉన్న పోలీసు స్టేషనులో యెవరో వక బాంబును గిరాటలేశారు. అది పేలలేదు మరొకందు పోలీసుస్టేషనువద్ద రెండుబాంబులు పేలాయి.

సూరతు జిల్లాలో, బార్డోలీ తాలూకాలో బార్డోలీలో వున్న స్వరాజ్య ఆశ్రమము అక్రమసంఘమని బొంబాయి దొరతనమువారు ప్రత్యేక గెజెటులో ప్రకటించారు.

అహమదాబాదులో నేడు (7వ తేదీ) రెండుమునిసిపలుపాఠశాలలలో, నిసామానులను మూడు పోస్టుఆఫీసులలోని రికార్డులను మూడు టపాపెట్టెలను కొందరు తగలబెట్టారు.

ఈ నెల 6 వ తేదీని బార్డోలీ తాలూకాలో ఒక గ్రామములో ఒకబాంబు పేలింది. మనుష్యుల కెవరికి గాయములు తగలలేదు గాని అక్కడవున్న ఒక యింటి మీద పైకప్పుగా వేయబడిన టిను రేకులకు చాలా రంధ్రాలు కలిగాయి.

దీపావళి అభివందనాలు-జీవితాంతము వరకుమన్ను ప్రీతికరమైన బహుమతులు



సెకండస్ మినియేచర్ టానూ
పేటెంటు ఎలక్ట్రిక్ స్టీల్ ... రు. 57
రోల్డుగోల్డు 10 నంబరులు ... రు. 60
18 కేరాట్ సాలిడ్ గోల్డు ... రు. 101

సెకండస్ న్యూ కలర్ లక్కాంగ్యులర్
బిగ్ సిల్వర్ ... రు. 51
రోల్డుగోల్డు 10 నంబరు ... రు. 68
9-కేరాట్ సాలిడ్ గోల్డు ... రు. 107
18-కేరాట్ సాలిడ్ గోల్డు ... రు. 155

సెకండస్ మినియేచర్ ఆబ్‌లాంగ్
10 నంబరు రోల్డుగోల్డు ... రు. 60
9-కేరాట్ సాలిడ్ గోల్డు ... రు. 79
18-కేరాట్ సాలిడ్ గోల్డు ... రు. 107

యింకను యింతర అనేక బహుమతులకు మా ఉచిత కాటలాగు నుంచి పొందగలవచ్చును.

వెస్టెండు వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH Co
BOMBAY — CALCUTTA.

దగ్గునుగాని
పడిసెమునుగాని
సిరొలిన్ 'రోచ్'తో
నిలిపివేయుడు. లేకున్న!! నిర్మూలింపబడదు

గుడ్డతునకలవర్తకులకు

ఒక్క మనవి

మావద్ద ఆర్డర్లు బుక్కుచేసుకున్న వర్తకులకు సరకులు నెంబరువారీ పంపిస్తున్నాము. గిరాకీ చాలా యెక్కువగా వున్నందువల్ల త్వరలో ధరలు హెచ్చవచ్చును. ఆ కారణంచేత యీ అవకాశం పోగొట్టుకోకుండ యిప్పుడే స్టాకులను హెచ్చుచేసుకోడం మంచిదని మా కాతాదారులను కోరుతున్నాము. నేడే మీ ఆర్డర్లు పంపుకోండి

యం. బి. స్పెషల్ : మిక్సు నెం. 9060 :

వ్యాపారస్థులకు తగిన, అన్ని డిజైనులు గల అన్నరకాల నూలు, సిల్కుగుడ్డలు కలవు. మోరోసిని, జార్‌జెట్, బోస్కీ, క్రేపు, స్కోజి, టఫేటా, సట్టిన్, పాప్లిన్, చీన్‌ట్, జాపార్, లాంగ్‌క్లాత్ మస్లిన్, కోటుగుడ్డలు, చొక్కాగుడ్డలు వగైరాలు. వివిధ డిజైనుల చీరలు, సూటుగుడ్డ తునకలు.

2 మొదలు 15 గజాల పొడవుగలవి ధరలు 200 పా॥ రూ 805, 100 పా॥ 404/- 50 పా॥ రూ. 208/- 2 పా॥ రూ 85/-

యం. బి. స్పెషల్ : మిక్సు నెం. 9061 :

ఇందులో పైనచెప్పిన సరుకులన్నీ వున్నవి. వాటితో పాటు ట్వీట్లు, మలాకీయూ కూడ వున్నవి.

2 మొదలు 12 గజాల పొడుగు ధరలు 200 పా॥ రూ. 795/- 100 పా॥ రూ 397/- 50 పా॥ రూ. 200/- 20 పా॥ రూ. 80/-

యం. బి. నూలు : మిక్సు నెం. 9062 :

పాప్లిన్, జఫర్, చింట్, క్రమక్, బరాకూ, పీల్, లాయిన్‌గుడ్డ, జీన్‌ట్విల్, కోటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, టస్సార్ మొదలైన అన్నిరకాల నూలుగుడ్డలు యిందులో వున్నవి. అన్ని మంచి నాణ్యముగల సరుకు. త్వరలో అమ్ముడుపోవును.

2 మొదలు 15 గజాల నిడుపుగల అందమైన డిజైనులు గల మంచి తుంపులు. 200 పా॥ రూ. 634/- 100 పా॥ రూ. 318/- 50 పా॥ రూ. 160/- 20 పా॥ రు 65/-

యం. బి. మిక్సు నెం. 9063 :

పైనచెప్పిన అన్నిరకాల సరకులు ఇందులో వున్నవి. నాణ్యంలో కొంచెం వ్యత్యాసం వుంటుంది.

2 మొదలు 10 గజాల నిడుపుగల తుంపులు. ధరలు 200 పా॥ రూ. 588/- 100 పా॥ రూ. 295/- 50 పా॥ రూ. 148/- 20 పా॥ రూ. 60/-

మరా:—ఈ ధరలన్నీ బొంబాయి గోడౌన్ డెలివరీకి మాత్రమే. ప్రతి ఆర్డరుతోను 2% ఖరీదు ముగుగా పంపాలి. మిగతా మొత్తానికి వి. పి. పి. గా పంపబడును. సరకులు సుడ్సు, లేక ప్యాసింజరు బ్రేయిను ద్వారా పంపబడును. సరకులు సాధ్యమైనంత త్వరలో పంప ప్రయత్నిస్తాము. పోస్టు పార్సిలు ద్వారా కూడా పంపుతాము. యేవిధంగా పంపుమనేది మాకు తెలియజేయాలి. మనియార్డరు కూపను మీద మీ పేరును స్పష్టంగా వ్రాయండి.

MAISHI BROTHERS,
Whole-Sale cut Piece Merchants,
418, Kalba Devi Road,
Bombay 2.

పోట్లకు, నొప్పులకు
ఇంతకంటె
మంచిమందు లేదు

లిటిల్స్
ఓరియంటల్ బాం
వాడినంతనే బాధ తగ్గును.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.